సాక్షి రంగారెడ్డి

మంగళవారం ∣ 9 ∣ జనవరి ∣ 2024



ఉర్సు ఏర్పాట్లకు కసరత్తు

జేపీ దర్గా ఉర్సు ఏర్పాట్లను ఘనంగా చేయాలని ఎమ్మెల్యే శంకర్ వక్ఫ్ బోర్డు అధికారులకు సూచించారు. 8లో▸



ఆదివాసీలకు మేలు

ఆదివాసీ చెంచుల అభ్యున్నతే లక్ష్యంగా పీఎం-జన్‌మన్ కార్యక్రమం ప్రవేశ పెట్టిందని రామేశ్వరి దేవి అన్నారు. 8లో▸



హత్య చేసి.. తగలబెట్టి!

గుర్తు తెలియని ఓ మహిళను దుండుగులు హత్య చేసి తగులపెట్టిన ఘటన మొయినాబాద్ పరిధిలోని కలకలం రేపింది. 8లో▸

న్యూస్‌రీల్

భువనగిరి ఎంపీ బరిలో క్యామ?



జనగామ ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డిని కలిసిన క్యామ మల్లేశ్

ఇబ్రహీంపట్నం రూరల్: బీఆర్‌ఎస్ పార్టీ తరఫున భువనగిరి ఎంపీ అభ్యర్థిగా క్యామ మల్లేశ్, పైలా శేఖర్‌రెడ్డి పేర్లు పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇబ్రహీంపట్నం స్థానాన్ని ఆశించగా.. 'సిట్టింగ్‌లకే సీట్లు' ప్రకటనతో క్యామకు అవకాశం దక్కలేదు. కానీ శాసనసభ ఎన్నికల్లో పార్టీ గెలుపునకు కృషిచేస్తే ఎంపీగా పోటీకి అవకాశం కల్పిస్తామని గులాబీ పెద్దలు ఆయనకు హామీ ఇచ్చారు. ఇందులో భాగంగా గత ఆదివారం మాజీ మంత్రి సబితారెడ్డి వెంటవెళ్లి బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కలిశారు. సోమవారం జనగామ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ సీనియర్ నేత పల్లా రాజేశ్వర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో మాస్ లీడర్‌గా మల్లేశ్‌కు మంచి పేరుంది. సాధారణ కుటుంబంలో పుట్టిన ఆయన బీసీ నేతగా గుర్తింపు సాధించారు. 2014లో కాంగ్రెస్ పార్టీ నుంచి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలిచారు. సుదీర్ఘ కాలం డీసీసీ అధ్యక్షుడిగా పనిచేసిన అనుభవం ఉంది. ఈ నేపథ్యంలో క్యామకు టికెట్ వస్తుందనే ప్రచారం సాగుతోంది.

ఫారెస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నర్సింహ



ఇబ్రహీంపట్నం రూరల్: జూనియర్ ఫారెస్టు అధికారుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా ఇబ్రహీంపట్నం రేంజ్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్.నర్సింహను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అటవీ అధికారి కార్యాలయంలో సోమవారం కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఉపాధ్యక్షుడిగా రవీందర్‌చారి, జనరల్ సెక్రటరీగా రవీందర్‌గౌడ్, జాయింట్ సెక్రటరీగా ప్రకాశ్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా సరిత, ట్రెజరర్‌గా రవీందర్‌రెడ్డిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ.. ఫారెస్టు అధికారులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడుతానని తెలిపారు. పాలకవర్గం ఏర్పాటుకు కృషి చేసిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

రైస్‌మిల్లు పనులు నిలిపివేయండి

పంచాయతీరాజ్ డివిజనల్ అధికారి సంధ్యారాణి



రైస్‌మిల్లు నిర్మాణ పనులు పరిశీలిస్తున్న సంధ్యారాణి

ఇబ్రహీంపట్నం రూరల్: ఎల్మినేడు, కప్పపహాడ్ గ్రామాల మధ్య నిర్మిస్తున్న రైస్‌మిల్లు పనులు తక్షణమే నిలిపివేయాలని పంచాయతీరాజ్ డివిజనల్ అధికారి సంధ్యారాణి పేర్కొన్నారు. యజమానికి నోటీస్ అందజేయాలని పంచాయతీ కార్యదర్శి రవీందర్‌ను ఆదేశించారు. ఇరుగ్రామాల ఫిర్యాదులు అందిన నేపథ్యంలో సంధ్యారాణి సోమవారం ఘటనా స్థలికి చేరుకుని పనులను పరిశీలించారు. బఫర్ జోన్, ప్రభుత్వ స్థలం ఆక్రమించి నిర్మిస్తున్నారనే ఫిర్యాదుల నేపథ్యంలో తాత్కాలికంగా పనులు నిలిపివేయాలని చెప్పారు.అనంతరం ఎల్మినేడు పంచాయతీలో రికార్డులు పరిశీలించారు. కలెక్టర్ ఆదేశాలు వచ్చే వరకు పనులు చేపడితే కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎల్మినేడు సర్పంచ్ అశోకవర్ధన్‌రెడ్డి, ఉప సర్పంచ్ మార్తా, నాయకులు నిట్టు జగదీశ్వర్, శ్రీకాంత్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, వినోద్, జలేందర్, లక్ష్మణ్, రాంగోపాల్, చంద్రయ్య, గణేశ్, ప్రభాకర్‌రెడ్డి, జంగయ్య, రైతులున్నారు.

నేడు ఎగ్జిబిషన్‌లో లేడీస్ డే

అబిడ్స్: అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శన శాల 83వ ఎగ్జిబిషన్‌లో మంగళవారం లేడీస్ డే నిర్వహించనున్నారు. ఈ రోజు కేవలం ఎగ్జిబిషన్ లోపలికి మహిళలను మాత్రమే అనుమతిస్తామని ఎగ్జిబిషన్ సొసైటీ ఉపాధ్యక్షుడు వనం సత్యేందర్ తెలిపారు. మహిళల కోసం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నామి చెప్పారు. ఈ నెల 1న ప్రారంభమైన నుమాయిష్ ఫిబ్రవరి 15 వరకు కొనసాగుతుందన్నారు. లేడీస్ డే రోజు మధ్యాహ్నం 3.30 గంటల నుంచి రాత్రి 10.30 గంటల వరకు ఎగ్జిబిషన్ కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.

లోక్‌సభపై నజర్!





రేసుగుర్రాల ఎంపికలో పార్టీలు బిజీబిజీ

- లోక్‌సభ స్థానాలకు ఇన్‌చార్జిలు
- ఇప్పటికే ఖరారు చేసిన కాంగ్రెస్
- తాజాగా బీజేపీలో నియామకం
- తర్జనభర్జనలో బీఆర్‌ఎస్

సాక్షి, రంగారెడ్డి జిల్లా: శాసనసభ ఎన్నికల నుంచి ఊపిరి పీల్చుకున్న రాజకీయ పార్టీలు లోక్‌సభ ఎన్నికలపై దృష్టి సారించాయి. వచ్చే నెలలో ఎన్నికల నగారా మోగనున్న నేపథ్యంలో రేసుగుర్రాలను ఎంపిక చేసే పనిలో పడ్డాయి. రాష్ట్ర ప్రభుత్వ పగ్గాలు చేపట్టామనే ఉత్సాహంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే లోక్‌సభ నియోజకవర్గాల ఇన్‌చార్జీలను ప్రకటించి ముందు వరుసలో నిలువగా.. కేంద్రంలో అధికారంలో ఉన్న కాషాయదళం ఈసారి రాష్ట్రంలోనూ మరిన్ని సీట్లు గెలుచుకోవడం ద్వారా హ్యాట్రిక్ కొట్టాలని అంచనా వేస్తోంది. అందుకు తగ్గట్టుగా ఆ పార్టీ కూడా పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా ఇన్‌చార్జీలను నియమించింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలైన బీఆర్‌ఎస్ కనీసం పార్లమెంట్ ఎన్నికల్లోనైనా సత్తా చాటు కోవాలని భావిస్తోంది. పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా సమీక్షలు, సమావేశాలు నిర్వహిస్తోంది. తెలంగాణ వ్యాప్తంగా 17 లోక్‌సభ స్థానాలు ఉండగా, వీటిలో గ్రేటర్ పరిధిలోనే నాలుగు కీలక నియోజకవర్గాలు ఉన్నాయి. అత్యధిక ఓటర్లు ఉన్న కీలక నియోజకవర్గాల్లో ఎలాగైనా తమ పట్టు సాధించాలని ఆయా పార్టీలు వ్యూహాత్మకంగా ముందుకు సాగుతున్నాయి. మొదటి నుంచి ఎంఐఎంకు పట్టున్న హైదరాబాద్ స్థానంపై ఇటు కాంగ్రెస్, అటు బీఆర్‌ఎస్ పెద్దగా దృష్టి సారించడం లేదు.

ఆ రెండు పార్టీలు ఖరారు..

చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జిగా సీఎం రేవంత్‌రెడ్డిని నియమించింది. మల్కాజిగిరి ఇన్‌చార్జిగా వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును, సికింద్రాబాద్ సహా హైదరాబాద్ స్థానాలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను ఇన్‌చార్జిగా నియమించింది. నియమితులైన ఆయా నేతలెవరూ ఇప్పటి వరకు ఆయా నియోజకవర్గాల్లో పర్యటించక పోవడమే కాదు. కనీసం ముఖ్య నేతలతో సమీక్షా సమావేశాలు కూడా నిర్వహించలేదు. తాజాగా సోమవారం బీజేపీ కూడా ఆయా నియోజకవర్గాలకు ఇన్‌చార్జిలను నియమించింది. మల్కాజిగిరి పార్లమెంట్ స్థానానికి పైడి రాకేష్‌రెడ్డిని నియమించింది. అదే విధంగా సికింద్రాబాద్‌కు బీజేపీ జాతీయ బీసీ మోర్చా అధ్యక్షుడు కె.లక్ష్మణ్‌ను, హైదరాబాద్‌కు ఎమ్మెల్యే రాజాసింగ్‌ను, చేవెళ్లకు ఎమ్మెల్సీ ఏవీఎన్‌రెడ్డిలను ఇన్‌చార్జిలుగా నియమించింది. వీరంతా ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల నేతలను సమన్వయం చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయనున్నారు.

ఆచితూచి వ్యవహరిస్తున్న బీఆర్‌ఎస్

బీఆర్‌ఎస్ అధిష్టానం మాత్రం ఈ విషయంలో ఆచి తూచి వ్యవహరిస్తోంది. ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నియోజకవర్గాల వారీగా సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమికి కారణాలను అన్వేషిస్తూ.. కేడర్‌తో సమాలోచనలు చేస్తున్నారు. నేతలందరినీ ఒక తాటిపైకి తెచ్చే ప్రయత్నం చేస్తున్నారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం సమీక్ష సమావేశంలో మాజీ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డిల మధ్య తీవ్ర వివాదం కొనసాగింది. ఒకరిపై ఒకరు దాడి చేసుకునే వరకు వెళ్లారు. ఇదిలా ఉంటే ఈ స్థానం నుంచి సిట్టింగ్ అభ్యర్థి రంజిత్‌రెడ్డికే మళ్లీ అవకాశం కల్పిస్తున్నట్లు ప్రకటించడంతో ఆయన ఇప్పటికే ఆ పార్లమెంట్ స్థానం పరిధిలో ఉన్న అసెంబ్లీ నియోజకవర్గాలను చుట్టేస్తున్నారు.

తహసీల్దార్లపై కోర్టు ధిక్కారం కేసు!

- వివాదాస్పద భూదాన్ భూములను రిజిస్ట్రేషన్ చేసిన అధికారులు
- గతంలోనే క్రయవిక్రయాలపై కోర్టు ఆంక్షలు
- రూ.250 కోట్లకుపైగా కొల్లగొట్టిన రియల్టర్లు, రెవెన్యూ సిబ్బంది
- 12న కోర్టుకు హాజరవ్వాలని నోటీసులు



సాక్షి, రంగారెడ్డిజిల్లా: నిషేధిత జాబితాలోని వివాదాస్పద భూదాన్ భూముల రిజిస్ట్రేషన్లపై హైకోర్టు సీరియస్ అయింది. కోర్టు ఆదేశాలను ధిక్కరించి, భూ లావాదేవీలకు సహకరించిన తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్‌లకు నోటీసులు జారీ చేసింది. కలెక్టర్ సహా తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్లు ఈ నెల 12న కోర్టుకు హాజరుకావాలని ఆదేశించింది. ఈ మేరకు వారికి నోటీసులు జారీ చేసింది.

సబ్ డివిజన్లు సృష్టించి.. కొల్లగొట్టి

మహేశ్వరం మండలం నాగారం రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 181(పాత సర్వే నెంబర్ 47లో) మహ్మద్ హాజీ ఖాన్‌కు 104.19 ఎకరాల భూమి ఉంది. అప్పట్లో ప్రభుత్వం భూ సీలింగ్ యాక్ట్‌ను తీసుకొచ్చింది. దీంతో మొత్తం భూమిలో 50 ఎకరాలు భూదాన్ బోర్డుకు దానం చేశారు. ఈ భూములపై కొంత కాలంగా వివాదం కొనసాగుతోంది. ఇక్కడ ఎకరాకు రూ.5 కోట్లకు పైమాటే. సుమారు రూ.250 కోట్లకుపైగా విలువ చేసే ఈ భూములపై కొంత మంది రియల్టర్ల కన్నుపడింది. ఎలాగైనా ఈ భూములను సొంతం చేసుకోవాలని భావించి, తమ ఆధీనంలోకి తీసుకున్నారు. విలువైన ఈ ప్రభుత్వ భూములను కాపాడాల్సిన రెవెన్యూ అధికారులు రియల్టర్లతో కుమ్మక్కై, ఎవరికీ అనుమానం రాకుండా ఆ తర్వాత సర్వే నంబర్ 181 స్థానంలో కొత్తగా మరో ఆరు(181/1 నుంచి 181/6 వరకు) సబ్ డివిజన్లు సృష్టించి, విలువైన భూమిని కొల్లగొట్టారు. పూర్వ రికార్డులన్నీ మాయం చేసి 2006లోనే నిరంభ్యంతర పత్రం జారీ చేయడం విశేషం.

నిషేధిత జాబితా నుంచి తొలగించి

అప్పటి వరకు రెవెన్యూ రికార్డుల్లో భూదాన్‌గా ఉన్న ఈ భూమిని ఓ ప్లాన్ ప్రకారం పట్టా భూమిగా మార్చేశారు. భూదాన్ బోర్డుకు సంబంధించిన పూర్వ రికార్డులను మాయం చేశారు. అయితే ఈ భూమి తమదేనని పేర్కొంటూ ఇటీవల భూదాత నవాబ్ హాజీఖాన్ కుమారుడు అలీఖాన్ ఇటీవల హైకోర్టును ఆశ్రయించాడు. దీంతో ఈ భూముల క్రయ విక్రయాలపై కోర్టు ఆంక్షలు విధించింది. అప్పటి వరకు నిషేధిత జాబితాలో ఉన్న ఈ భూములను ప్రస్తుత తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్లు పట్టా భూములుగా పేర్కొంటూ ఉన్నతాధికారులకు తప్పుడు నివేదికలు సమర్పించారు. 'ధరణి'లో కొనుగోలు(రియల్టర్ల)దారుల పేరున మ్యూటేషన్ చేశారు. మహేశ్వరం మండల తహసీల్దార్ కార్యాలయంలోని ఓ సీనియర్ అసిస్టెంట్ కీలక పాత్ర పోషించినట్లు ఆరోపణలున్నాయి. దీంతో బాధితులు మళ్లీ కోర్టును ఆశ్రయించగా, సంబంధిత అధికారులకు కోర్టు ధిక్కరణ నోటీసులు జారీ చేసింది. ఈ నెల 12న కోర్టుకు హాజరు కావాల్సిందిగా ఆదేశాలు జారీ చేసింది.



ఏర్పాట్లపై అధికారులతో మాట్లాడుతున్న డీఈఓ సుశీందర్‌రావు

సైన్స్ ఫెయిర్‌కు సన్నద్ధం

విద్యార్థుల్లోని శాస్త్ర, సాంకేతిక నైపుణ్యాలను వెలికితీసి వారి ప్రతిభకు పదును పెట్టే సైన్స్ ఫెయిర్‌కు జిల్లా విద్యాశాఖ సిద్ధమైంది. ప్రదర్శనకు సూచించిన అంశాల్లో ఉత్తమ మోడల్స్ తయారుచేయించాలని ఉపాధ్యాయులకు సూచించారు.

- నేడు, రేపు ప్రదర్శన
- ఏర్పాట్లను పరిశీలించిన డీఈఓ సుశీందర్‌రావు
- మంత్రి శ్రీధర్‌బాబు చేతుల మీదుగా వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభం

ఇబ్రహీంపట్నం: రెండు రోజులపాటు నిర్వహించే జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనకు గురుకుల విద్యాపీఠ్ వేదికయింది. మంగళ, బుధవారం నిర్వహించే ఈ ప్రదర్శనకు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తిచేసినట్లు జిల్లా విద్యాధికారి సుశీందర్‌రావు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన పాఠశాలలో ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం సంబంధిత కమిటీల బాధ్యులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ.. 2023-24 విద్యా సంవత్సరంలో 'రాజ్య స్తరీయ్ బాల్'(వైజ్ఞానిక, గణిత, పర్యావరణ ఎగ్జిబిట్స్) వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఉపాధ్యాయులు చొరవ తీసుకుని నాణ్యమైన ప్రాజెక్టులను తీసుకురావాలని సూచించారు. ప్రదర్శనలో పాల్గొనే విద్యార్థులు, సందర్శకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని కమిటీ బాధ్యులకు సూచించారు. వివరాలకు జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్‌రావు సెల్ నంబర్ 9395390985లో సంప్రదించాలని సుశీందర్‌రావు చెప్పారు.

ఉదయం 11గంటలకు ప్రదర్శన ప్రారంభం

రాష్ట్ర శాసనసభ వ్యవహారాలు, సమాచార శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మంగళవారం ఉదయం 11 గంటలకు ఈ ప్రదర్శనను ప్రారంభించనున్నట్లు డీఈఓ చెప్పారు. ఆయన వెంట స్థానిక ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, జెడ్పీచైర్‌పర్సన్ అనితారెడ్డి పాల్గొంటారని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్‌రావు, డీసీసీబీ కార్యదర్శి రామచంద్రారెడ్డి, ఎంఈఓలు వెంకట్‌రెడ్డి, కృష్ణ, రాంరెడ్డి, స్థానిక గురుకుల విద్యాపీఠ్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రావు, వివిధ నిర్వాహక కమిటీల కన్వీనర్లు, సభ్యులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గుట్టుగా మట్టి దందా!

- టీఎస్‌ఐఐసీ భూముల్లో అక్రమ తవ్వకాలు
- పర్యవేక్షణ కొరవడడంతో కోట్లలో జరిగిన వ్యాపారం
- మట్టి తవ్వకాలతో చెరువులను తలపిస్తున్న భూములు



మట్టి తవ్వకాలతో చెరువును తలపిస్తున్న భూములు

కొత్తూరు: ముడుపుల మాయ.. అధికారుల అలసత్వం కారణంగా మండలంలోని సిద్ధాపూర్ గ్రామంలో టీఎస్‌ఐఐసీ సేకరించిన విలువైన భూములు నిరుపయోగంగా మారుతున్నాయి. రైతుల నుంచి సేకరించిన భూములపై అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో గ్రామానికి చెందిన ఓ ప్రజాప్రతినిధి, పలువురు మట్టి వ్యాపారులు ముఠాగా మారి యథేచ్ఛగా మట్టి, మొరం తవ్వి అమ్మకాలు చేపట్టి సొమ్ము చేసుకుంటున్నారు. భూముల్లో తవ్వకాలు చేపట్టడంతో అవి చెరవులను తలపిస్తున్నాయి. గతేడాది రూ.కోట్లలో వ్యాపారం కొనసాగిందంటూ ప్రచారాలు సాగుతున్నాయి. అధికార పార్టీకి చెందిన పలువురు నాయకులు ఈ వ్యవహారాన్ని డ్రోన్ కెమెరాల సాయంతో చిత్రీకరించడంతో విషయం బటయకు పొక్కింది. ప్రభుత్వం సేకరించిన విలువైన భూముల్లో అనుమతులు లేకుండా తవ్వకాలు చేపట్టిన అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

గత ప్రభుత్వం సేకరించిన భూములు

సిద్ధాపూర్ శివారులో 252 ,278, 361 సర్వే నంబర్లలోని 330.34 ఎకరాల్లో ఉన్న ప్రభుత్వ, అసైన్డ్ భూములను గత ప్రభుత్వం అసైన్డ్ రైతుల నుంచి సేకరించి టీఎస్‌ఐఐసీకి బదలాయించారు. కాగా 330.34 ఎకరాల్లో 97.24 ఎకరాలు ప్రభుత్వ పొలం. మిగిలినది 240 ఎకరాలు అసైన్డ్ పట్టాలు ఉన్న రైతులవి. ఇందుకు అప్పటి ప్రభుత్వం లబ్ధిదారులుగా ఉన్న 245 మంది రైతులకు ఎకరానికి రూ.10 లక్షల చొప్పున పరిహారం అందజేశారు.

ప్రజాప్రతినిధిని ఆశ్రయించిన వ్యాపారులు..?

హైదరాబాద్ నగరానికి అతి చేరువలో, అంతర్జాతీయ విమానాశ్రాయానికి కూతవేటు దూరంలో ఉన్న కొత్తూరు మండలం అన్ని రంగాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతోంది. కొత్త పరిశ్రమలు, రియల్ వెంచర్లు, భారీ కట్టడాలు వెలుస్తున్నాయి. వీటి నిర్మాణానికి, చదును చేయడానికి వ్యాపారులకు భారీగా మొరం(మట్టి) అవసరం అవుతుంది. దీంతో వారు స్థానికంగా మట్టివ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. ఈ క్రమంలో వ్యాపారులు సిద్ధాపూర్‌కు చెందిన ఓ ప్రజాప్రతినిధిని సంప్రదించగా ఆయన పలువురి సహకారంతో గుట్టుచప్పుడు కాకుండా టీఎస్‌ఐఐసీకి కేటాయించిన భూముల్లో నుంచి పెద్ద ఎత్తున మట్టిని తవ్వి విక్రయించినట్లు ఆరోపణలు ఉన్నాయి. యంత్రాలతో మట్టిని తవ్వడం వలన పరిశ్రమలు, ఇతర ప్రాజెక్టులు ఏర్పాటు చేసేందుకు అనువైన పొలాలు చెరువులు, గంతలను తలపిస్తున్నాయి.

పర్యవేక్షణ లేక పాడవుతున్న భూములు

గత ప్రభుత్వం సిద్ధాపూర్‌లో ఫుడ్ ప్రాసెసింగ్ ప్లాంట్లు, ఐటీ హబ్ ఏర్పాటు చేసే యోచనలో భూములను సేకరించింది. టీఎస్‌ఐఐసీతో పాటు రెవెన్యూ అధికారులు ఆ పొలాలపై సరైన నిఘా పెట్టలేదు. నెలల తరబడి భారీ యంత్రాలతో పగలు, రాత్రి మట్టిని తవ్వుతున్న అటువైపు కన్నెత్తి చూసిన దాఖలాలు లేవు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా విలువైన భూములు పనికిరాకుండా పోతున్నాయి.

విచారణ చేపడతాం



సిద్ధాపూర్‌లో టీఎస్‌ఐఐసీకి చెందిన భూముల్లో జరిగిన మట్టి తవ్వకాలపై విచారణ చేపడతాం. అందుకు కారకులైన వారి పూర్తి వివరాలు సేకరిస్తాం. అనుమతులు లేకుండా ప్రభుత్వ భూముల్లో తవ్వకాలు చేపడితే చర్యలు తీసుకుంటాం.

– జానకి, తహసీల్దార్, కొత్తూరు

ప్రజావాణికి అధికారులు హాజరవ్వాలి

- అడిషనల్ కలెక్టర్లు ప్రతిమాసింగ్ , భూపాల్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం రూరల్: ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పక హాజరవ్వాలని అడిషనల్ కలెక్టర్ ప్రతిమాసింగ్, భూపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజా వాణి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన అదనపు కలెక్టర్లు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రజావాణికి వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని సూచించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 140 దరఖాస్తులు వచ్చాయని వాటిని సత్వరమే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న అడిషనల్ కలెక్టర్లు

మెనూ తప్పనిసరి

- డీటీడీఓ కేతఈ రామేశ్వరి దేవి

కద్తాల్: విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని గిరిజన సంక్షేమ శాఖ జిల్లా అధికారి(డీటీడీఓ) కేతఈ రామేశ్వరిదేవి అన్నారు. సోమవారం ఆమె మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ వసతిగృహం, ఆశ్రమ పాఠశాలలను సందర్శించారు. స్టడీ అవర్స్, మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ నెల 15న గిరిజన సంక్షేమ వసతి గృహంలో ప్రధాన మంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ (పీఎం జన్‌మన్) పథకంపై పీఎంతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో అందుకు సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. వారికి పలు సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో వసతిగృహ సంక్షేమ అధికారి రాములు, అధికారులు నర్సింహారెడ్డి, నరేందర్, శ్రీనివాస్ తదితరులున్నారు.

'ఉపాధి' పనుల పరిశీలన



మాట్లాడుతున్న డీఆర్‌డీఓ ప్రభాకర్

మొయినాబాద్ రూరల్: సామాజిక తనిఖీ ప్రజావేదికలో గ్రామాల్లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భా గంగా చేప్టిన ఉపాధి పనులను పరిశీలిస్తామని డీఆర్‌డీఓ అధికారి ప్రభాకర్ అన్నారు. సోమ వారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణ లో సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించా రు. మండల పరిధిలోని 28 గ్రామాల్లో 3,175 జాబ్ కార్డులున్న కూలీలు చేపట్టిన పనులను పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు అడిగి చేపట్టిన పనులను తెలుసుకున్నారు. ఉన్నతాధికారులకు రికార్డులు పంపించేందుకు సామాజిక తనిఖీ చేపడుతున్నామని వివరించారు. హరితహారంలో నాటిన మొక్కలు చనిపోతే వాటి స్థానంలో మరో మొక్క నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీఆర్‌డీఓ నీరజ, విజిలెన్స్ అధికారి కొండయ్య, ఎంపీపీ నక్షత్రంజేవంతు, ఎంపీడీఓ సంధ్య, వైస్ ఎంపీపీ మతత, అమ్యూస్‌మెంట్ అధికారి ఉష, ఎస్‌ఆర్‌పీ వెంకన్న, క్లస్టర్ ఏడీపీ చరణ్, ఏపీఓ సుశీల, అధికారులు సుధాకర్, సర్పంచ్‌లు ప్రభాకర్‌రెడ్డి, మనోజ్‌కుమార్, శ్రీనివాస్‌ముదిరాజ్, స్వరూపాఆంద్రూ తదితరులు పాల్గొన్నారు.

ఉర్సు ఏర్పాట్లకు కసరత్తు

వక్ఫ్ బోర్డు అధికారులతో ఎమ్మెల్యే శంకర్ చర్చలు



అధికారులు, పోలీసులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే శంకర్

కొత్తూరు: జేపీ దర్గా ఉర్సు ఏర్పాట్లను ఘనంగా చేయాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వక్ఫ్ బోర్డు అధికారులకు సూచించారు. దర్గా ఆవరణలో ఆయన సోమవారం వక్ఫ్‌బోర్డు అధికారులు, స్థానిక వ్యాపారులతో కలిసి ఉర్సు ఏర్పాట్లపై చర్చించారు. కులమతాలకు అతీతంగా భావించే దర్గా ఉత్సవాలకు స్థానికులే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరవుతారని తెలిపారు. వారు ఉండడానికి వసతి, తాగునీరు, టాయిలెట్లతో పాటు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ముఖ్యంగా భక్తుల రద్దీ కారణంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, నాయకులు శ్యాంసుందర్‌రెడ్డి, రవికుమార్‌గుప్తా, సీఐ నరసింహారావు, వక్ఫ్‌బోర్డు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రసాంకేతిక రంగాల్లో రాణించాలి

నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ డైరెక్టర్ ప్రకాశ్ చౌహాన్



మాట్లాడుతున్న ఎన్‌ఆర్‌ఎస్‌సీ డైరెక్టర్ ప్రకాశ్ చౌహాన్



ఎన్‌ఆర్‌ఎస్‌సీ ఆవరణలో విద్యార్థులు

షాద్‌నగర్‌రూరల్: విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాణించి దేశ రక్షణలో భాగస్వాములు కావాలని నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్(ఎన్‌ఆర్‌ఎస్‌సీ) డైరెక్టర్ ప్రకాశ్‌చౌహాన్ అన్నారు. సోమవారం షాద్‌నగర్‌లోని అన్నారం గ్రామ శివారులో గల ఎన్‌ఆర్‌ఎస్‌సీలో అంతర్జాతీయ సైన్స్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపగ్రహాలు నింగిలోకి వెళ్లి అక్కడ పనిచేసే విధానంపై ఛాయా చిత్రం ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి టెక్నాలజీని ఉపయోగించుకొని శాస్త్ర సాంకేతిక రంగాల వైపు అడుగులు వేయాలని అన్నారు. మనం చేపట్టిన చంద్రయాన్, ఆదిత్య ఎల్–1 ప్రయోగాలు విజయవంతం అయ్యాయని చెప్పారు. మానవ మనుగడకోసం కావాల్సిన విలువైన సమాచారాన్ని రాబట్టేందుకు, మున్ముందు వచ్చే విపత్కర పరిస్థితులను పసిగట్టేందు ఇలాంటి ప్రయోగాలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. గతంలో త్రివేండ్రం, బెంగుళూరు, అహ్మదాబాద్ నుంచి ప్రయోగాలను చేపట్టే వారని, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరికోట నుంచి ప్రయోగాలు చేస్తున్నారన్నారు. భూమి మీద నుంచి వెళ్లిన చంద్రయాన్, ఆదిత్య ఎల్–1 ఉపగ్రహాలను పర్యవేక్షిస్తాయని వివరించారు. దేశరక్షణ, సాంకేతిక రంగాల్లో విద్యార్థులు ముందుండాలన్నారు. అనంతరం ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్ట్రార్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి శాస్త్ర సాంకేతికతను అందిపుచ్చుకొని భావిభారత శాస్త్రవేత్తలుగా ఎదగాలని సూచించారు. విద్యార్థులలో మేథోశక్తిని పెంపొందించేందుకు ప్రతి సంవత్సరం ప్రయోగాలలో వినియోగించే పరికరాలపై అవగాహన కల్పిస్తామన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ సీఈఓ శ్రీకాంత్ సింహ, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ నవీన్‌కుమార్, ఎన్‌ఆర్‌ఎస్‌సీ ఏఎండీ.డాక్టర్ రమేష్‌బాబు, డాక్టర్ జీఎస్.రావు, వివిధ కళాశాలల, పాఠశాలల విద్యార్థులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

పత్రిక ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా నా క్లయింటు అయిన శ్రీ పెండ్యాల కాశీనాథ్ తండ్రి పెండ్యాల బాలరాజ్, వయస్సు : 43 సం॥లు, నివాసం : ఇంటి నెం. 2-51, సర్దార్‌నగర్, కక్కులూర్ గ్రామము, షాబాద్ మండలము, రంగారెడ్డి జిల్లా, తేది:26-12-2023 నాడు తన ప్లాటుకు సంబంధించిన ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ నెం.5151/2001 గల దానిని జిరాక్స్ తీసుకొని బస్టాండ్ వైపు వెళ్ళుచుండగా అట్టి డాక్యుమెంట్ ఎక్కడో పడిపోయినది ఎంత వెతికినా లభించలేదు. ఇట్టి దస్తావేజు ఎవరికైన దొరికిన దానిని దుర్వినియోగాపరుచక, క్రింద చూపిన అడ్రస్‌లో ఇవ్వవలసినదిగా తెలుపనైనది.

సం/- MD. రహమద్దీన్, అడ్వకేట్
భవానీనగర్ కాలనీ, షాద్‌నగర్. 9966703151

అనుమానాస్పదంగా మహిళ మృతి

షాద్‌నగర్‌రూరల్: కన్నబిడ్డలను కంటికి రెప్పలా కాపాడాల్సిన తల్లి మద్యానికి బానిస అయింది. కుటుంబాన్ని మరిచి మద్యం మత్తులో జీవితాన్ని చిత్తు చేసుకుంది. తాగుడుకు డబ్బులు ఇవ్వాలని ప్రతిరోజు తనయుడితో గొడవ పడేది. మద్యం మత్తులో ఆమె అనుమానాస్పదంగా మృతి చెందింది. ఈ ఘటన సోమవారం పట్టణంలో చోటుచేసుకుంది. పట్టణ సీఐ ప్రతాప్‌లింగం కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. పట్టణంలోని కేశంపేట రోడ్డులో సుగుణ(42) తన కుమారుడు శివకుమార్‌తో కలిసి నివాసం ఉంటుంది. కొంత కాలంగా ఆమె మద్యానికి బానిస కావడంతో శివకుమార్ పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఆమె మద్యం తాగేందుకు ఉన్న బంగారాన్ని అమ్ముకుంది. ఈ నేపథ్యంలో ఆదివారం తల్లీకూమారులకు ఘర్షణ జరిగింది. మరుసటి రోజు తనయుడు ఉదయం ఆమెను నిద్రలేపగా అప్పటికే మృతి చెందింది. మృతురాలి కూతురు నందిని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

WANTED

VIDS NGO Required Counsellor's/ Trainers for CFL Project of DEAF-RBI and State Bank of India in the following locations. Required qualifications and other details are as follows.

SL.NO	District Name	Cluster Name	Mandals Covered
1	Ranga Reddy	Ibrahimpatnam Kandukur Karthal Balapur	Ibrahimpatnam, Abdullapurmet, Manchal Kandukur, Yacharam, Madgul Karthal, Amangal, Talakondapally Balapur, Shamshabad, Hayathnagar
	Required qualification	Any Degree with Computer Knowledge and Training experience	
	Responsibilities	Mobilization of Farmers, Women, Senior Citizens, Youth etc. Organizing of the trainings and Meetings. Co-ordination with banks & Government offices	

Preference will be given for local candidates. Suitable candidates send your CV to the following mail id: vidshrd@gmail.com by The shortlisted candidates will be called for Interviews.

From: Cluster Co-Ordinator: Mr. Naresh, Ph : 83280 66412, 7013915121

VOLUNTARY INTEGRATED DEVELOPMENTS SOCIETY (VIDS)
(Regd. No. 117/1996)
H.O : 10-2-211/20-21, Teachers Colony, Rayadurg - 515865, Anantapur Dist. A.P.

బాధ్యతల స్వీకరణ

గచ్చిబౌలి: సైబరాబాద్ కమిషనరేట్‌లోని మాదాపూర్ జోన్ నూతన డీసీపీగా డాక్టర్ వినీత్ బాధ్యతలు చేపట్టారు. గచ్చిబౌలిలోని డీసీపీ కార్యాలయంలో ఆయన సోమవారం బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా మాదాపూర్‌జోన్ పరిధిలో పనిచేసే ఏడీసీపీ నంద్యాల నర్సింహ్మారెడ్డి, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Automobiles

VEHICLE FOR SALE

■ 2023 Maruti baleno T/R, AS IS where is condition Contact SUNDARAM FINANCE: Ph: 9440909783. [H-787870]

■ 2023 Ts, 07 UN 0211 scv Maruti super carry as is where is condition Contact SUNDARAM FINANCE : Ph: 9440909783 [H-787871]

Education

■ రెగ్యులర్ & డిస్టెన్స్: డిగ్రీ, PG, డిప్లొమా, B.Tech, M.Tech, D-Pharma, B-Pharma, B.Sc (Agri), B.Sc (Nursing), B.Ed, MBA, MCA Eligible for all Govt Jobs & Further Studies. Ph: 8866977112,339. [HA-13275]

Real Estate

FLAT FOR SALE

■ Affordable 3BHK Flats Near Infosys, Pocharam, Possession Within 6 Months Gated Community, Modern Amenities Visit Model Flats. Call: 9346769728. [H-788050]

PLOT FOR SALE

■ బెంగుళూరు హైవే కొత్తూరు (నందిగామ) దగ్గర హైవేకి అతి సమీపంలో HMDA అప్రూవల్ గల రన్నింగ్ వెంచర్‌లో ప్లాట్స్ కలవు. సంప్ర॥ 7799893899 [G-3112]

■ రూ.495 కే గజం నిమ్జ్ & ఇండస్ట్రీయల్ కారిడార్‌కు చేరువలో నేషనల్ హైవేకు 2 కి.మీ స్పాట్ రిజిస్ట్రేషన్ మరియు కోట్లలో ఆదాయం సంప్ర: 9059862969. [HA-10996]

VILLA FOR SALE

■ Ready to Occupy, Affordable Duplex Villas 210 Villas on 15 Acres At Cherlapally Club House & Swimming Pool Fully Operational Must See Appreciate. 9000149079. [H-787901]

BUSINESS SERVICE

■ మీ బంగారం బ్యాంకుల్లో గానీ, మార్వాడి షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా మా డబ్బు తో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును Ph: 9100329739. [H-801561]

OLD AGE HOME

■ వృద్ధులకు, బెడ్‌పేషెంట్లకు, దీర్ఘ వ్యాధులతో ఉన్నవారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24గం॥ వైద్య, భోజనం వసతి ఉప్పల్, ECIL, Hyd సంప్ర: 9949520296, 7981467036. [H-788123]

PERSONAL CARE

CHANGE OF NAME

■ I, Service No.13989886L, Rank HAV (MACP) SHEIK MADAR BASHA S/o. Late. SHEIK MOHAMMED SAHEB, R/o. H.No.9-1-1/29, Near Mohammedia Masjid, Hasham Nagar, Langer House, Hyderabad-08, T.S. My mother name was SHEIK FATIMABI, i.e., as per service records and her ECHS card bearing No. HY 0000 0626 2641, but in my mother Aadhaar Card and Pan card her name was mentioned as SHAIK FATHIMA instead of SHEIK FATIMABI which is one and same by name & person [HA-1089]

■ I, Kranthi Shaik S/o Shaik Basheer Ahmed, R/o: Flat No 705, B Block Shweta Aryan Apartments, Jeedimetla Village Pipeline Road Jeedimetla Suchitra Junction, Ranga Reddy- 500067, changed my minor Daughter name from Zoya Shaik to Airah Mehreen Shaik for all purposes [HA-8150]

■ I, Gollapudi Aparna W/o Gollapudi Ramanath Praveen R/o.Flat no 101, Vineyard's Silver Shade, Plot No 345 Defence Colony, Sainikpuri Sec'bad - 500094 have Changed my Name as GOLLAPUDI APARNA PRAVEEN Vide affidavit dated 8th Jan 2024 for all records [H-787956]

TOURS & TRAVELS

■ సాయి టూర్స్: Feb 22 కేరళ మున్నార్, గురువాయర్, త్రివేండ్రం Mar 2 రామేశ్వరం మధురై, MAR12 రాజస్థాన్ టూర్. 9848664831 [HA-10841]

Wanted

■ రైల్వే ప్రాజెక్ట్ నందు పనిచేయుటకు కనీసం 2 సంవత్సరాల అనుభవం గల సివిల్ ఇంజనీర్ అర్జెంటుగా కావలెను. మంచి జీతం. సంప్ర: 9133181217 / 8919050830. [H-801565]

■ హాస్పిటల్ క్యాంటీన్‌లో పనిచేయుటకు సర్వీస్ బాయ్స్ కావలెను. జీతం: 12వేల వరకు. ఫ్రీ వసతి + భోజనం. వివేకానంద హాస్పిటల్ క్యాంటీన్, CM క్యాంప్ ఆఫీస్ ప్రక్కన, బేగంపేట్. ఫోన్: 9247182984 [H-793677]

■ ఇంటర్, Bi.pc, Bcom MEC ట్యూటర్స్, టీచర్స్, రిసెప్షనిస్ట్, టెలికాలర్, కలెక్షన్స్ MKTG యాంకర్స్, DTP, హెల్పర్స్, డ్రైవర్లు, సూ॥వైజర్, మేనేజర్లు, జీ॥ 15-20K, ఫ్రీ రూం మీల్స్. ఫోన్: 9505288777. [H-788185]

■ MARAM VENKA REDDY INFRA రియాల్టీ గ్రూప్ హైదరాబాద్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్‌లో పనిచేయుటకు మార్కెటింగ్ మేనేజర్స్ మరియు సివిల్ ఇంజనీర్స్ కావలెను. సంప్ర: 9618898268, 9849000978. [J-720225]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్లను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 18K. Ph: 9160900024 / 9640400073 [H-793674]

■ తార్నాకలోని గ్రాస్పిట్ బార్ & రెస్టారెంట్‌లో పనిచేయుటకు కిచెన్ సూపర్‌వైజర్స్, ఫ్లోర్ మేనేజర్స్, కెప్టెన్స్, వెయిటర్స్, హాల్ బాయ్స్, సెక్యూరిటీ, స్టీవార్డ్స్, వాలెట్ డ్రైవర్స్ & కిచెన్ స్టీవార్డింగ్ టీం వెంటనే కావలెను ఉచిత వసతి మరియు మంచి జీతం. ఫోన్: 8688515730. [H-189638]

■ పూజిత హోంకేర్: పేషెంట్లు, బేబీకేర్, ఇంటి / వంట పని చేయుటకు స్త్రీలు, పురుషులు, కేర్ టేకర్స్ కావలెను. రూం+భోజనం ఫ్రీ, జీతం: 15-20 వేలు. ఫోన్: 8801821210. [H-793577]

■ విజయవాడలో ఇంటి వద్దనే ఉండి Male పేషెంట్‌ని చూసుకొనుటకు ICU Expe. Certified నర్సులు (GNM, B.Sc నర్సింగ్) వారు కావలెను. వ+భో+ జీతం కాల్/వాట్సాప్ ✆ 98850 25559, 98853 99999 [H-1409]

■ రామకృష్ణ గ్రూప్ (AP&న్యూఢిల్లీNo-1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్కై M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం 15-21 వేలు. ఏజెంట్లకు 5వేల కమీషన్. ఫోన్: 9989371122 /8281452783. [H-787768]

■ ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో Part/Full టైమ్ Sr. Marketing Associates కావలెను. రిటైర్డ్ ఎంప్లాయిస్ & Women for Tele Marketing. కమీషన్ Based only. Off: L.B.Nagar. Ph: 9010666696. [H-801456]

■ ప్రముఖ సెక్యూరిటీ ఏజెన్సీ నందు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, ఫీల్డ్ ఆఫీసర్ కనీసం 5 సం॥ అనుభవం ఉన్న వారు కావలెను & లేడీ కంప్యూటర్ ఆపరేటర్ కమ్ రిసెప్షనిస్ట్ Exp. ESI, PF, GST నాలెడ్జ్ ఉన్నవారు కావలెను. గుడ్ ప్యాకేజీ. 9885101099, 9908013987 [H-1032]

■ వాష్‌మెన్ ఫ్యామిలీతో ఉండి సైన్ బోర్డు కంపెనీలో హెల్పర్‌గా పనిచేయుటకు కావలెను. అలీకేఫ్ చౌరస్తా, అంబర్‌పేట్, ఫోన్: 9963999123, 040-29887188. [H-801505]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు | జోన్ సెంటర్స్

సాక్షి క్లాసిఫైడ్స్ 3+2 3 ప్రకటనలకు చెల్లించండి, 2 ప్రకటనలు ఉచితంగా పొందండి

దిల్‌సుఖ్‌నగర్	9912348016	రాజేంద్రనగర్	9010202372
ఎల్.బి.నగర్	9912225475	కూకట్‌పల్లి	9912225476
తార్నాక	9010202751	బాలానగర్	9951602997
సికింద్రాబాద్	9010299013	మల్కాజ్‌గిరి	9505507562
చిక్కడపల్లి	9912225453	మెహిదీపట్నం	9912225468
అబిడ్స్	9705144457	చందానగర్	9010213322
అమీర్‌పేట్	9505507563	ఉప్పల్	7095250115

వివరాలకు: 6-3-249/1, సాక్షి టవర్స్, రోడ్ నెం. 1, బంజారాహిల్స్, హైదరాబాద్ - 34
Ph: 040-2325 6000, Ext : 6235 Cell : 9912225453

నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

జిల్లా వైద్యాధికారి వెంకటేశ్వర్‌రావు



సిబ్బందితో జిల్లా వైద్యాధికారి వెంకటేశ్వర్‌రావు

హుడాకాంప్లెక్స్: డెంగీ, మలేరియా, క్షయ వంటి వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వెంకటేశ్వర్‌రావు సిబ్బందిని ఆదేశించారు. సోమవారం సరూర్‌నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బంది పనితీరుపై సమీక్ష నిర్వహించారు. ఆరోగ్య సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించినా సహించేది లేదని హెచ్చరించారు. ముఖ్యంగా డెంగీ, మలేరియా, క్షయ వ్యాధులపై అవగాహన కల్పించాలని.. అనుమానిత కేసులు గుర్తించి చికిత్స సకాలంలో అందించాలని సూచించారు. వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరమని పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి గీత, పీహెచ్‌సీ వైద్యాధికారి వెంకటరమణ, సీహెచ్‌ఓలు జ్ఞానేశ్వర్, రఘు, చంద్రశేఖర్ సిబ్బంది ఆంజనేయులు, భాను పాల్గొన్నారు.

పీఎం జన్‌మన్‌తో ఆదివాసీలకు మేలు



చెంచులతో సమావేశమైన అధికారులు, ప్రజాప్రతినిధులు

డీటీడీవో రామేశ్వరి దేవి

- కడ్తాల్‌లో చెంచులతో సమావేశం

కడ్తాల్: ఆదివాసీ చెంచుల అభ్యున్నతే లక్ష్యంగా, వారికి మౌలిక వసతులు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్(పీఎం–జన్‌మన్) కార్యక్రమం ప్రవేశ పెట్టిందని జిల్లా గిరిజన సంక్షేమాభివృద్ధి శాఖ(డీటీడీవో) అధికారిణి రామేశ్వరి దేవి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని చెంచు కాలనీలో అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి పర్యటించి చెంచులతో సమావేశమయ్యారు. చెంచు కుటుంబాల ఆర్థిక పరిస్థితి, స్థితి గతులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీటీడీవో మాట్లాడుతూ.. జన్‌మన్ పథకం కింద చెంచులు పొందాల్సిన ప్రయోజనాలు, కనీస సౌకర్యాలపై వారికి ప్రత్యేక అవగాహన కల్పిస్తామన్నారు. ఈ నెల 15న మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ వసతి గృహంలో జన్‌మన్ పథకంపై ప్రధానమంత్రితో వర్చువల్ మీటింగ్(వీడియో కాన్ఫరెన్స్) ఉంటుందని, ఈ కార్యక్రమానికి కడ్తాల్, ఆమనగల్లు మండలాల్లోని 11 గ్రామాల్లో ఉంటున్న చెంచులు హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ ముంతాజ్, సీడీపీఓ సక్కుబాయి, ఏవో శ్రీలత, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు నర్సింహారెడ్డి, నరేందర్, శ్రీనివాస్, రాంచంద్రయ్య, ఏపీఎం రాజేశ్వరి, సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు జహంగీర్‌బాబా, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటేశ్, నరేందర్‌రెడ్డి, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

పత్తి ట్రాక్టర్ బోల్తా.. తప్పిన ప్రమాదం



బోల్తాపడిన పత్తిలోడ్ ట్రాక్టర్

చేవెళ్ల: పత్తిలోడ్‌తో వెళ్తున్న ట్రాక్టర్ ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి బోల్తాపడింది. ఈ ఘటన చేవెళ్ల మండలంలోని ఖానాపూర్ బస్‌స్టేజీ సమీపంలో సోమవారం జరిగింది. మండల పరిధిలోని రామన్నగూడ గ్రామానికి చెందిన రైతు విఠల్ తన పొలంలో పండించిన పత్తి దిగుబడిని అమ్ముకునేందుకు ట్రాక్టర్‌లో లోడ్ చేసి వికారాబాద్‌కు తీసుకెళ్తున్నాడు. ఖానాపూర్ బస్‌స్టేజీ సమీపంలోకి రాగానే ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించడానికి ట్రాక్టర్ డ్రైవర్ ఒక్కసారిగా పక్కకు తిప్పే ప్రయత్నం చేయటంతో వెనక ట్రాలీలో లోడ్ ఉండటంతో ఒక్కసారిగా ట్రాలీ పల్టీ కొట్టింది. వెంటనే ట్రాక్టర్‌పై ఉన్న రైతు విఠల్, డ్రైవర్‌కు కిందికి దూకారు. దీంతో ప్రమాదం తప్పింది.

బెల్టు షాపుపై దాడులు

శంకర్‌పల్లి: అక్రమంగా మద్యం విక్రయిస్తున్న బెల్టు దుకాణంపై సోమవారం మోకిల పోలీసులు దాడులు నిర్వహించి మద్యం స్వాధీనం చేసుకున్నారు. మోకిల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇంద్రారెడ్డి నగర్‌లో భూక్యా బబ్లు అనే వ్యక్తి దుకాణంలో మద్యం విక్రయిస్తుండగా దాడి చేసి 91మద్యం సీసాలను సీజ్ చేశారు. కాగా, అదే ప్రాంతంలో ప్రభుత్వం నిషేధిత చైనా మాంజాను విక్రయిస్తున్న కాంత్‌జైస్వాల్‌కు కూడా అదుపులోకి తీసుకొని అతని వద్ద ఉన్న 16మాంజాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ కోటేశ్వర్‌రావు తెలిపారు.

బైక్‌ను ఢీకొట్టిన కారు... ఇద్దరి మృతి



ఘటనాస్థలిలో శివకుమార్ మృతదేహం



ఆస్పత్రికి తరలిస్తుండగా మృతిచెందిన రహీం

ఇబ్రహీంపట్నం: కారు ఢీకొని ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన ఘటన సోమవారం రాత్రి ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్‌ఐ రామకృష్ణ వివరాల ప్రకారం.. యాచారం మండలం చింతపట్ల గ్రామానికి చెందిన సిద్దగొని శివకుమార్(31), ఎస్‌కే రహీం(45)లు బైక్‌పై బొంగుళూర్‌కు వచ్చి తిరిగి స్వగ్రామానికి వెళ్తున్నారు. హైదరాబాద్ వైపు వెళ్తున్న కారు ఖానాపూర్ గ్రామ సమీపంలోని జేబీ వెంచర్ వద్ద ఎదురుగా వస్తున్న బైక్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో బైక్ నడిపిస్తున్న శివకుమార్ అక్కడికక్కడే మృతి చెందాడు. వెనుక కూర్చున్న రహీంకు తీవ్రగాయాలు కావడంతో నగర శివార్లలోని ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. కారును నిర్లక్ష్యంగా నడిపి ప్రమాదానికి కారణమైన ఎండీ జునైద్‌ను పోలీసులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఒకే గ్రామానికి చెందిన ఇద్దరు దుర్మరణం చెందడంతో చింతపట్ల గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. పేద కుటుంబానికి చెందిన శివకుమార్, రహీంలు డ్రైవింగ్ వృత్తిలో ఉన్నట్లు సమాచారం. వీరి మృతితో ఇరు కుటుంబాల్లో తీరని విషాదం నెలకొంది.

భార్యను చంపిన వ్యక్తికి జీవితఖైదు

తలకొండపల్లి: భార్యను హత్య చేసిన కేసులో నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ జిల్లా సెషన్స్ కోర్టు న్యాయమూర్తి హరీష తీర్పు ఇచ్చారు. ఎస్‌ఐ శ్రీను తెలిపిన వివరాల ప్రకారం.. తలకొండపల్లికి చెందిన జంగయ్య, లావణ్య భార్యాభర్తలు. వ్యసనాలకు బానిసగా మారిన జంగయ్య వేరే మహిళలతో వివాహేతర సంబంధాలు కొనసాగిస్తూ భార్యను హింసించసాగాడు. 2021 డిసెంబర్ 17న ఇంట్లో ఎవరూ లేని సమయంలో లావణ్య తలను బలంగా గోడకు కొట్టి చంపాలని నిర్ణయించుకున్నాడు. అనుకున్న ప్రకారం ఆమెపై దాడికి పాల్పడ్డాడు. చెవిలో నుంచి రక్త స్రావం కావడంతో చికిత్స నిమిత్తం కల్వకుర్తి ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు ధ్రువీకరించారు. లావణ్య సోదరుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సాక్ష్యాధారాలను పరిశీలించిన ఎల్బీనగర్ జిల్లా సెషన్స్ కోర్టు న్యాయమూర్తి నిందితుడికి జీవిత కాల జైలు శిక్షతో పాటు రూ.20 వేలు జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు. కేసు ఛేదనలో కీలకంగా పనిచేసిన సీఐ ఉపేందర్, ఎస్‌ఐ వరప్రసాద్, లైసన్ అధికారి జానయ్య, పీపీ రఘు, కోర్టు కానిస్టేబుల్ అవినాష్‌కుమార్‌ను ఉన్నతాధికారులు అభినందించారు.

హత్య చేసి.. తగలబెట్టి!



కాలిన గుర్తుతెలియని మహిళ మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

- గుర్తు తెలియని మహిళను చంపిన దుండగులు
- రోడ్డు పక్కన దహనం చేసిన వైనం
- నిందితుల వేటలో పోలీసులు

మొయినాబాద్: గుర్తు తెలియని ఓ మహిళను దుండగులు హత్య చేసి రోడ్డు పక్కన తగలబెట్టారు. ఈ సంఘటన మొయినాబాద్ మండల పరిధిలోని బాకారం శివారులో సోమవారం కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బాకారం శివారులో డ్రీమ్‌వ్యాలికి వెళ్లే రోడ్డు పక్కన గుర్తుతెలియని మహిళ(25) మృతదేహం సోమవారం మధ్యాహ్నం మంటల్లో కాలుతుండడాన్ని బైక్‌పై వెళ్లేవాళ్లు గమనించి స్థానికులకు చెప్పారు. దీంతో పోలీసులకు సమాచారం అందించడంతో ఘటనా స్థలానికి చేరుకున్నారు. అప్పటికీ మృతదేహం మంటల్లో కాలుతుండగా స్థానికుల సహాయంతో నీళ్లు చల్లి మంటలు ఆర్పారు. దాదాపు మృతదేహం 80 శాతం కాలిపోయింది. దుండగులు మహిళను ఎక్కడో హత్యచేసి ఇక్కడికి తీసుకొచ్చి కాల్చినట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు.

ఘటనాస్థలాన్ని సందర్శించిన అడిషనల్ డీసీపీ

మొయినాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని బాకారం శివారుల్లో జరిగిన మహిళ మృతదేహం కాల్చిన ఘటనా స్థలాన్ని రాజేంద్రనగర్ అడిషనల్ డీసీపీ రెష్మి పరిమల్, చేవెళ్ల ఏసీపీ ప్రశాంత్‌రెడ్డి సందర్శించారు. ఘటనా స్థలంలో ఏవైనా ఆనవాళ్లు ఉన్నాయా అని పరిశీలించారు. మృతదేహం వద్ద సగం కాలిన సెల్‌ఫోన్ లభించింది. మృతదేహం తలకు కట్టి ఉన్న నల్ల వస్త్రాన్ని బట్టి ఆమె ముస్లిం అయి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేశారు. మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించారు.

రంగంలోకి క్లూస్‌టీం

మహిళ మృతదేహం కాల్చిన ఘటనను పోలీసులు సీరియస్‌గా తీసుకున్నారు. కేసును ఛేదించేందుకు క్లూస్‌టీం, డాగ్‌స్క్వాడ్, ఎస్‌బీ బృందాలను రంగంలోకి దింపారు. క్లూస్‌టీం ద్వారా మృతదేహం నుంచి సగం కాలిన తల వెంట్రుకలు, వస్త్రాలు, ఇతర నమూనాలను సేకరించారు. రోడ్డు పక్కన ఉన్న ఫాంహౌస్‌ల్లో సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు.

వరకట్న వేధింపులకు గృహిణి మృతి

భర్తకు ఏడేళ్ల జైలు శిక్ష

షాబాద్: వరకట్న వేధింపులు భరించలేక గృహిణి మృతి చెందిన కేసులో రంగారెడ్డి జిల్లా కోర్టు భర్తకు ఏడేళ్ల జైలు శిక్ష విధించింది. సోమవారం ఇన్‌స్పెక్టర్ యాదయ్య తెలిపిన వివరాల మేరకు.. రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల కేసారానికి చెందిన రాజేందర్ రెడ్డికి, రజినిలకు పదేళ్ల క్రితం వివాహమైంది. అప్పుడు రెండు ఎకరాల భూమి, 12 తులాల బంగారం కట్నంగా ఇచ్చేందుకు వధువు కుటుంబ సభ్యులు అంగీకరించి పెళ్లి జరిపించారు. నెలరోజుల పాటు సవ్యంగా సాగిన కాపురం భర్త తీరుతో గొడవలకు దారితీసింది. ప్రతి రోజు రాజేందర్ రెడ్డి భార్య రజినిని వేధింపులకు గురిచేయడం ప్రారంభించాడు. 2014 డిసెంబర్ 24వ తేదీన రాజేందర్ రెడ్డి భార్యను కొట్టి , డ్యూటీకి వెళ్లిపోయాడు. అదే రోజు రజిని ఒంటిపై కిరోసిన్ పోసుకుని ఆత్మహత్యకు యత్నించింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రజిని ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మార్చి 6 2014న మృతి చెందింది. ఈ కేసులో ఆమె వాంగ్మూలం మేరకు షాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో నిందితుడికి ఎల్బీనగర్ రంగారెడ్డి జిల్లా న్యాయస్థానం సోమవారం ఏడేళ్లు జైలు శిక్ష విధిస్తూ తీర్పును వెలువరించింది.

గృహిణి అదృశ్యంపై కేసు నమోదు



సుష్మిత (ఫైల్)

పహాడీషరీఫ్: గృహిణి అదృశ్యమైన సంఘటన పహాడీషరీఫ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిస్సాకు చెందిన రాజేష్ ప్రదాన్, సుష్మితా సాహూ(20) దంపతులు. రెండు నెలల క్రితం వీరు జీవనోపాధి నిమిత్తం తుక్కుగూడకు వలస వచ్చి స్థానిక హోటల్‌లో రాజేష్ పని చేస్తున్నాడు. ఈ నెల 4న రాజేష్ ఉద్యోగానికి వెళ్లి వచ్చేసరికి భార్య కనిపించలేదు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.